# TELUGU ANDHRA PRADESH - (107)
# SAMPLE QUESTION PAPER
## CLASS – XII (2025-26)

---

Please check that this question paper contains all printed pages.

Please check that this question paper contains 17 questions. Please write down the serial number of the question in the

answer-book before attempting it.

15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

The Question Paper will be divided into four sections:

Section A. Reading Comprehension. 12 Marks

Section B. Grammar. 12 Marks

Section C Writing. 11 Marks.

Section D Literature and History of Telugu Literature. 45 Marks

## విభాగం- ఎ

**1.ఈ క్రింది గద్యాంశాలను చదివి, ఒక దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానములు గుర్తించి రాయండి.**
**6X1 = 6M**

భారతదేశ చరిత్రలో పేర్కొనబడిన మొట్టమొదటి యుద్ధము దశరాజ్ఞ యుద్ధము. కొన్ని తెగల మధ్య జరిగిన యుద్ధమే దశరాజ్ఞ యుద్ధము. ఈ యుద్ధం "పౌరుషిణి "నది ఒడ్డున జరిగినది . ఋగ్వేద కాలంలో ప్రముఖ పురోహితులు వశిష్ఠుడు, విశ్వామిత్రులు. రాజైన సుధాముని ప్రధాన పురోహితుడు విశ్వామిత్రుడు. సుధాముడు తన పురోహితుణ్ణి మార్చి వశిష్ఠుడిని నియమించుకోవడం, పై యుద్ధానికి కారణమని వేద సాహిత్యం చెబుతోంది. ఋగ్వేదం 10వ మండలం లోని "పురుష సూక్తము "లోనూ, మలి వేద కాలం నాటి సాహిత్యము మనుస్మృతి, మహాభారతం, బృహదారణ్యక ఉపనిషత్తుల్లోనూ వర్ణ వ్యవస్థ గురించి వివరించబడింది. అయితే రాను రాను రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో పూర్తిగా మార్పులు చోటు చేసుకోవడం వల్ల ఋగ్వేద కాలానికి పూర్తిగా విరుద్ధంగా కనిపిస్తుంది మలివేద కాలం. ఈ కాలములో రాజరికపు పాలన ఆరంభమై సమాజములో అంతరాలు పూర్తిగా పెరిగిపోయాయి. రాజు దైవాంశ సంభూతుడిగా, రాజే సర్వస్వమై అన్నింటికి మూలమైనాడు. రాజులు స్వ రాట్, విరాట్, ఏకరాట్ బిరుదులు ధరించడం మొదలుపెట్టారు .ఋగ్వేద కాలంలో పితృస్వామ్య వ్యవస్థ కనిపించినా స్త్రీలకు స్వాతంత్ర్యము ఇవ్వడం కనిపిస్తుంది. అపాల ,విశ్వవర, ఘోష,లోపాముద్ర అనే స్త్రీలు విదుషీమణులుగా గుర్తించబడ్డారు. కాని మలివేద కాలంలో స్త్రీ స్వాతంత్ర్యం క్షీణించి స్త్రీ ,పురుష అసమానతలు పెరిగాయి. ఉన్నత వర్గాల్లో బహుభార్యత్వం పెరిగింది. వరకట్నం ,సతీసహగమనం ఇతర దురాచారాలు ప్రభలి నాయి.

i). దశరాజ్ఞ యుద్ధం ఎందుకు జరిగింది?
(ఎ) పౌరుషిణి నది ఒడ్డున ఇసుక ఎక్కువుగా ఉండడం వలన
(బి) సుధాముడు తన పురోహితుడిని మార్చడం వలన
(సి) స్త్రీలకు స్వాతంత్రం ఇవ్వడం వలన (డి) కుల సంఘర్షణల వలన

ii). వర్ణ వ్యవస్థ గురించి వివరించినది ఏది ?

(ఎ) విశ్వవర (బి) సుధాముడు సి) విశ్వామిత్రుడు (డి) పురుష సూక్తము
iii).మలివేద కాలం ఋగ్వేద కాలానికి ఏ విధంగా మార్పు చెందింది?
(ఎ) అనుకూలంగా (బి) విరుద్ధంగా (సి) సమాంతరంగా (డి) పైవన్నీ
iv). రాజరిక పాలన ఏ కాలంలో ఆరంభమైంది.
(ఎ) ఋగ్వేద కాలంలో (బి) అధర్వణ వేదకాలంలో (సి) మలివేద కాలంలో (డి) సామవేద కాలంలో
v). ఋగ్వేద కాలంలో......
(ఎ) స్త్రీ స్వాతంత్ర్యము క్షీణించింది. (బి) స్త్రీ స్వాతంత్ర్యం ఉన్నది.
(సి) బహుభార్యత్వం పెరిగింది. (డి) స్త్రీ, పురుష అసమానతలు పెరిగాయి
vi) పురుష సూక్తము ఏ వేదంలో ఉన్నది?
ఎ) యజుర్వేదం బి) ఋగ్వేదం సి) సామవేదం డి) అధర్వణ వేదం

**OR (లేదా)**

పవిత్ర గోదావరి నదికి సుమారు 60 మైళ్ళ దూరంలో ఒక ఋష్యాశ్రమం ఉండేది. దానిని వ్యాసమహర్షి స్థాపించడం చేత దానికి “వ్యాసపురి” అని పేరు వచ్చింది. తర్వాత “వాసర” అని పిలువబడి, కాలక్రమంలో బాసరగా ప్రసిద్ధి పొందింది. ఉత్తరాదిన కాశ్మీరులోను, ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న బాసరలో మాత్రమే సరస్వతీ దేవి ఆలయాలు ఉన్నాయి. సాక్షాత్తు నారాయణ అంశతో జన్మించిన వేదవ్యాస మహర్షి మహా భారత, భాగవతాది అష్టాదశ పురాణాలు, వ్యాఖ్యాన గ్రంథాలు రచించి, నాలుగు వేదాలను పరిష్కరించి మానవాళికి అందించిన మహోన్నతుడు. అటువంటి వ్యాసునికి ఒకసారి మనశ్శాంతి లేక సకల మునిగణ సేవితుడై ఉత్తర భారతదేశ యాత్ర చేసి, దండకారణ్యానికి వచ్చాడు. కలిదోష నివారణ చేయగలిగిన గౌతమీ నదిలో స్నానం చేసి, సంధ్యావందనం, అనుష్ఠానం పూర్తిచేసుకుని సరస్వతీదేవిని సాకారంగా ఇక్కడే నెలకొని ఉండమని ప్రార్థించారు. ప్రతిరోజూ గౌతమీ నదిలో స్నానం చేసి మూడు గుప్పెడులతో ఇసుకను తెచ్చి, ఒక చోట ఉంచేవాడు. క్రమంగా అది మూడుమూర్తులుగా మారి మహా సరస్వతీ మహాలక్ష్మీ, మహాకాళి రూపాలలో ఆవిర్భవించింది. అందులో శ్రీ మహా సరస్వతిని అధిదేవతగా, మిగిలిన దేవతలను పరివార దేవతలుగా ఆరాధించేవారు. తరువాతి కాలంలో తురుష్కుల దండయాత్రలో ఈ మందిరాన్ని నాశనం చేశారు

i) వేద వ్యాసుడు ఎవరి అంశతో జన్మించాడు ?
ఎ) కృష్ణుని బి) రాముని సి) శివుని డి)నారాయణుని

ii) బాసర క్షేత్రం ఏ జిల్లాలో ఉంది ?
ఎ) ఆదిలాబాద్ బి) నిజామాబాద్ సి) రంగారెడ్డి డి) మెదక్
iii) ఉత్తర భారతదేశం లో సరస్వతీ దేవి ఆలయం ఎక్కడ ఉంది ?
ఎ) డిల్లీ బి) కలకత్తా సి) కాశ్మీరు డి) ముంబై
iv) కలిదోష నివారణ చేయగలిగిన నది ఏది ?
ఎ) గంగా నది బి) యమునానది సి) సరస్వతీ నది డి) గౌతమీ నది
v) సరస్వతీ దేవి మందిరం ఎవరి దండయాత్రలో నాశనం అయింది
ఎ) తురుష్కులు బి) కాకతీయులు సి) మొగలులు డి) శాతవాహనులు
vi) ఎవరిని అధి దేవతగా పూజిస్తారు?
ఎ) మహా లక్ష్మీ బి) మహా సరస్వతీ సి) మహా కాళి డి) పైవన్నీ

**2. ఈ క్రింది గద్యాంశాలను చదివి, ఒక దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానములు గుర్తించి రాయండి**
**6X1 = 6M**

చాగంటి వారిది వేద జ్ఞానం. వృత్తి రీత్యా ఉద్యోగం చేస్తూ, వీలు దొరికే సమయంలో పలు దేవాలయాలు ఊర్లలో నిర్వాహకుల కోరిక మేరకు ప్రవచనాలు చేస్తుంటారు. వీరికి వేదమే ప్రమాణం. వేదాలలో, పురాణాలలో, ఉపనిషత్తులలో ఉన్న విషయాన్ని క్లుప్తంగా స్పష్టంగా ఉపమానోపమేయాలతో చెప్పడం గురువుగారి ప్రత్యేకత. ఆయన సొంత మాటలు కానీ, సొంత భావాలు కానీ ప్రజల మీద రుద్దరు. శాస్త్రంలో ఉన్నది ఉన్నట్టుగా కళ్ళకు కట్టినట్లు చెప్పడం, మృదుస్వరం, మృదుసంభాషణ ఆయన గొప్పతనం.

గరికపాటి వారిది మరొక భావం. వేదాలను, ఉపనిషత్తులను ఇప్పటి నాగరికతకు, పద్ధతులకు అన్వయించి చెప్పడం గరికిపాటి వారి లక్షణం. స్వతహాగా ఉపాధ్యాయులు, సహస్ర అవధానం చేసిన దిట్ట, అలవోకగా పద్యాలు చెప్పగల ప్రావీణ్యత, ప్రతి వాక్యం లో హాస్యం జోడించడం, అవసరం అయినపుడు ఘాటుగా కూడా చెప్పగలగడం గరికపాటి వారి సిద్ధాంతం. "మతం కంటే విజ్ఞానమే గొప్పది" అనే ఒక్క వాక్యంతో ఆయన ఆలోచన ఏంటో చెప్పవచ్చు.

ఇద్దరు తెలుగు రాష్ట్రాలకు రెండు కళ్ళు వంటి వారు. వారి ఇద్దరి మధ్య బేధం వెతకడం కన్నా వారి సారాంశం ఒకటే అని గ్రహించడం మంచిది. శివుడు జ్ఞాన యోగి.విష్ణువు భోగ యోగి . కానీ వారు ఇద్దరు కాదు ఒక్కరే అనేటట్లు గరికపాటి వారికి, చాగంటి వారికి అభేదం లేదు. ఇద్దరు శివకేశవుల వంటి వారు.

ప్రశ్నలు

i) మతం కంటే విజ్ఞానం గొప్పది అని అన్నది ఎవరు?

(ఎ) చాగంటి (బి) ఓరుగంటి (సి) గరికపాటి (డి) బోయపాటి

ii) పై పేరాలో సహస్రావధాని ఎవరు?

(ఎ) పరవస్తు చిన్నయ సూరి (బి) గరిక పాటి (సి) విష్ణుశర్మ (డి) చాగంటి

iii) విష్ణు మహేశ్వరుల వంటి వారు ఎవరు?

(ఎ) చాగంటి (బి) ఓరుగంటి (సి) గరికపాటి (డి) ఎ మరియు సి

iv) పురాణాలలోని విషయాలను చక్కని పోలికలతో చెప్ప గలిగే వారు ఎవరు?

(ఎ) చాగంటి (బి) ఓరుగంటి (సి) గరికపాటి (డి) బోయపాటి

v) వేదాలను ఇప్పటి నాగరికతకు అన్వయించి చెప్పగలిగే వారు ఎవరు?

(ఎ) చాగంటి (బి) ఓరుగంటి (సి) గరికపాటి (డి) బోయపాటి

vi) జ్ఞాన యోగి ఎవరు?

ఎ) చాగంటి (బి) విష్ణువు (సి) గరికపాటి (డి) శివుడు

**OR ( లేదా)**

జనరల్ మెక్లిలాన్ను పిలిపించి మందలించాడు. చురుగ్గా విజృంభించి శత్రు సేనలను తరిమికొట్టాలని, ఎంతమంది సైనికులు కావాలన్నా పంపుతానని, నిధులకు కొరత లేదని చెప్పి కొత్త వ్యూహాన్ని తెలియజేశాడు. రెచ్చిపోయిన మెక్లిలాన్ నాయకత్వంలోని సేనలు శత్రువులతో తలపడి వారిని వర్జీనియా వరకు తరిమి కొట్టాయి. ఈ వార్త లింకన్కు కొంత ఊరట కలుగజేసింది. "ఇది పూర్తి

విజయం కాదు. అయినా, మీ సేవలను అభినందిస్తున్నాను. శత్రు సేనలను ఇంకా తరిమి కొట్టండి" అని అధ్యక్ష భవనం నుండి ఉత్తర్వులు జారీ చేశాడు.

ఈ సరికొత్త విజయంతో లింకన్ తన పాత ఆర్డినెన్సును మళ్ళీ బయటకు తీశాడు. సెప్టెంబర్ 22వ తేదీన మంత్రివర్గ సమావేశం ఏర్పాటుచేసి ఆర్డినెన్సు తుది స్వరూపాన్ని వినిపించాడు. జనవరి 1వ తేదీకి యూనియన్కు లొంగని దక్షిణాది రాష్ట్రాలలో వర్ణవివక్ష, బానిస వృత్తి రద్దవుతుందని, బానిసలుగా ఉన్న వారంతా బంధ విముక్తులౌతారని ఆ ఆర్డినెన్సు సారాంశం. మంత్రివర్గం ఆమోదంతో మరుసటి రోజున ఈ వివరాలను పత్రికలకు విడుదల చేశారు. ఉత్తరాది రాష్ట్రాలలోని బానిస వ్యతిరేకులు, నీగ్రోలు ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లింకనన్ను అప్పటివరకు వ్యతిరేకిస్తూ వస్తున్న ఫ్రెడ్లిక్ డగ్లస్ అనే నీగ్రో నాయకుడు ఈ ఉత్తరువుల పట్ల హర్షామోదాలు తెలుపుతూ లేఖ వ్రాశాడు. నల్లజాతి వారందరూ ఇకమీదట లింకనక్కు పూర్తి అండదండలు అందజేస్తారని, మీ నాయకత్వాన్ని బలపరుస్తారని హామీనిస్తున్నాను అని ప్రకటించాడు. అప్పటి నుండి వారిద్దరూ మంచి మిత్రులయ్యారు.

i) శత్రువులను ఎక్కడి వరకు తరిమి వేశారు ?

ఎ ) వర్జీనియా వరకు బి) ఉత్తరాది రాష్ట్రాల వరకు

సి) అధ్యక్ష భవనం వరకు డి) దక్షిణాది రాష్ట్రాల వరకు

ii) శత్రువులు తరిమి వేయబడ్డారని తెలిసి ఊరట పొందింది ఎవరు ?

ఎ) మెక్లిలాన్ బి) ఫ్రెడరిక్ డగ్లస్ సి) లింకన్ డి) బానిసలు

iii) మంత్రివర్గ సమావేశం ఎప్పుడు జరిగింది ?

ఎ) జనవరి 1 బి) సెప్టెంబర్ 1 సి) జనవరి 22 డి) సెప్టెంబర్ 22

iv) యూనియన్కి లొంగని రాష్ట్రాలు ఏవి ?

ఎ) శత్రుసేనలు బి)దక్షిణాది రాష్ట్రాలు సి) నీగ్రోలు డి) ఉత్తరాది రాష్ట్రాలు

v) లింకన్కు లేఖ రాసిన నీగ్రో నాయకుడు ఎవరు ?

ఎ) మెక్లిలాన్ బి) సైనిక నాయకుడు సి) ఫ్రెడరిక్ డగ్లస్ డి) ఉత్తరాది నాయకుడు

vi) లింకన్కు పూర్తి సహకారం ఇస్తామన్నది ఎవరు?

ఎ) తెల్ల వారు బి) నల్ల జాతి వారు సి) మంత్రులు డి) ఏదీ కాదు

## విభాగం – బి (SECTION - B)

**3. ఈ క్రింది వానిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి వ్రాయండి**

**6X1=6M**

i. చంపక మాల పద్య పాదంలో గల గణాలు ఏవి ?
(ఎ) న జ భ జ జ జ ర (బి) మ స జ స త త గ
(సి)స భ ర న మ య వ (డి) భ ర న భ భ ర వ

ii. ఆది లఘువుగా గల గణం ఏది?
(ఎ) భ గణం (బి) య గణం (సి) త గణం (డి) స గణం

iii. ఆట వెలది పద్యం దేనికి చెందినది?
(ఎ) వృత్తం (బి) జాతి (సి) ఉపజాతి (డి) ఏదీ కాదు

iv. తేటగీతి పద్యం లక్షణము కానిది?
(ఎ) ప్రతీ పాదంలో ఒక సూర్య గణం, రెండు ఇంద్ర గణాలు, రెండు సూర్య గణాలు ఉంటాయి
(బి) ప్రాస నియమం ఉంటుంది (సి) ప్రాస యతి పాటింప వచ్చు
(డి) పైవన్నీ

v. మత్తేభం పద్యంలో ఎన్ని మాత్రలు ఉంటాయి?
(ఎ) 30 (బి) 28 సి) 120 (డి) 112

vi. రెండక్షరాల గణం గల వృత్త పద్యం ఏది?
ఎ) శార్దూలము బి) చంపకమాల సి) తేటగీతి డి) ఉత్పల మాల

vii. ఒకటి, మూడు పాదముల యందు మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు గల పద్యమేది?
ఎ) శార్దూలము బి) ఆటవెలది సి) తేటగీతి డి) ఉత్పలమాల

**4. ఈ క్రింది వాటిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి వ్రాయండి.**

**6X1=6M**

i. "మా బావిలో పాతాళ లోకం కనిపిస్తుంది" దీనిలోని అలంకారాన్ని గుర్తించండి?
(ఎ) ఉపమాలంకారం (బి) అతిశయోక్తి అలంకారం
సి) క్రమాలంకారం (డి) రూపకాలంకారం

ii."రేవంత్ చొక్కా మల్లె పూవులా ఉంది"ఇది ఏ అలంకారమునకు చెందినది?
(ఎ) పూర్ణోపమాలంకారం (బి) లుప్తోపమాలంకారం
(సి) అర్థాంతరన్యాసాలంకారం (డి) క్రమాలంకారం

iii. "హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు. మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా!"దీని లక్షణాన్ని గుర్తించండి?
(ఎ) సామాన్యాన్ని విశేషం చేత సమర్థించడం (బి) విశేషాన్ని సామాన్యం చేత సమర్థించడం సి) సామాన్యాన్ని సామాన్యం చేత సమర్థించడం (డి) విశేషాన్ని విశేషం చేత సమర్థించడం

iv. ఉపమానానికి, ఉపమేయానికి అభేదం చెప్పే అలంకారం ఏమిటి ?
ఎ) ఉపమాలంకారం (బి) అతిశయోక్తి అలంకారం
(సి క్రమాలంకారం (డి) రూపకాలంకారం

v. ఊహ ప్రధానంగా ఉండే అలంకారం ఏది?
ఎ) ఉపమాలంకారం (బి) అతిశయోక్తి అలంకారం
(సి) ఉత్ప్రేక్షాలంకారం (డి) రూపకాలంకారం

vi." రాజు కువలయానందకరుడు" ఏ అలంకారానికి ఉదాహరణ?
ఎ) ఉపమాలంకారం (బి) శ్లేషాలంకారం
(సి) ఉత్ప్రేక్షాలంకారం (డి) రూపకాలంకారం

vii. వర్ణ్యము అనగా
ఎ) ఉపమానం (బి) ఉపమవాచకం (సి ) ఉపమేయం (డి) సమాన ధర్మము

**విభాగం – సి ( SECTION - C)**

**5. ఈ క్రింది ఆంగ్ల గద్యాంశమును తెలుగు లోనికి అనువదించండి.**
**1X5= 5M**

Once upon a time, there was a very brave king called Harishchandra of Ayodhya. The king was known for his truthfulness and caring behavior. Under his rule, all of his subjects were extremely happy and satisfied with the king. The kingdom was very prosperous and developed. Once all the gods decided to test the king, so they requested Viswamitra sage to help them. One fine day the king went hunting in the forest nearby, where he suddenly heard a scream of a woman. The king immediately went to help the women and ran into Vishwamitra's ashram. This disturbed the sage's meditation and he turned red in anger. To cool down the sage's anger, Harishchandra said that he would donate his whole kingdom to Vishwamitra. The sage agreed and asked for some Dakshina ( fees) before leaving. The king who gave away his whole kingdom had no possessions left to give.

**6.ఈ క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.**

**1X6=6M**

i. వార్తా పత్రికలు ii. ప్రకృతి వైపరీత్యాలు

iii. జాతీయ సమైక్యత iv. ప్రపంచ శాంతి

**విభాగం– డి ( SECTION - D)**

**7. ఈ క్రింది వాటిలో రెండు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

**2X5=10M**

i.పూర్వ కాలంలోని వేడుకలు, వినోదాల గురించి రాయండి?

ii.వేమన పద్యాల్లోని హాస్యాన్ని వివరించండి?

iii. తెలుగులో వచ్చిన జాతీయోద్యమ కవిత్వాన్ని వివరించండి ?

**8.ఈ క్రింది వానిలో ఒక దానికి అర్థ సందర్భాన్ని వివరించండి.**

**1X4=4M**

i. ఢిల్లీ లోపల గోలకొండ పురి నిండన్ నీ ప్రశంసలు.

ii. ప్రతి సంవత్సరము గ్రామమునకు వచ్చి తమ ప్రదర్శనములనిచ్చి వర్తనలను తీసికొని పోవుచుండిరి.

**9 ఈ క్రింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాన్ని వ్రాయండి.**

**1 X 6= 6M**

i) విపరీత ప్రతిభాష లేమిటికి నుర్వీనాథ! యీ పుత్ర గా
త్ర పరిష్వంగసుఖంబు సేకొనుము ముక్తాహార కర్పూర సాం

్ర పరాగ్రప్రసరంబుఁ జందనముఁ జంద్రజ్యోత్స్నయుం బుత్ర గా
త్ర పరిష్వంగమునట్లు జీవులకు హృద్యంబే కడున్ శీతమే.
ii) జనకుని భంగి రామ నృపచంద్రుని, నన్నును దల్లిమాఱుగాఁ
గని, కొలువంగ నేర్చు గుణ గణ్యుని, లక్ష్మణు నీతి పారగున్
వినఁ గన రాని పల్కు లవివేకముచేతను బల్కినట్టి యా
వినుత మహాఫలం బనుభవించితి నంచును జాటి చెప్పుమా

**10. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి .**
**1X5 = 5M**

i. కలేకూరి ప్రసాద్ స్త్రీలలో ఆశించిన చైతన్యం ఏమిటి?
ii .సత్య ప్రాశస్త్యాన్ని గురించి శకుంతల ఏమని పలికింది?

**11.ఈ క్రింది వానిలో ఒక దానికి అర్థ సందర్భం వ్రాయండి.**
**1X4=4M**

i. నేడు నేను నా స్థాయి కోసం వస్తువులు కొంటున్నాను
ii. వసుధాస్థలి వర్ధిల్లు బ్రహ్మ కల్పముల్

**12. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి.**
**1X6 = 6M**

i." తెరచిన కళ్ళు " నాటికలో డాక్టరు పాత్ర స్వభావాన్ని తెలియ జేయండి?
ii. 'గవేషణ ' నాటిక సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి?

**13. ఈ క్రింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి.**
**6M**

i. ఆధునిక నాటక వికాసమును గురించి వివరించండి?
ii.శతక లక్షణాలు తెలిపి, ఏదైనా ఒక నీతి శతకాన్ని పరిచయం చేయండి?

**14. ఈ క్రింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి. 1X4 = 4M**

i. అల్లసాని వారి అల్లిక జిగి బిగిని వివరించండి?
ii.చేమకూర వేంకటకవి రచనా చమత్కృతిని వివరించండి?
iii. సంఘ సంస్కరణకు కందుకూరి వీరేశలింగం పంతులుగారి సేవను వివరించండి?

**** దేశ భాష లందు తెలుగు లెస్స ****